విశాలాంధ్ర

ప్లాస్టిక్ కవర్ల వినియోగం నిషేధం

విశాలాంధ్ర-దొనకొండ: ప్లాస్టిక్ కవర్ల వినియోగం నిషేధించాలంటూ పంచాయతీ కార్యదర్శి పి.క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో పంచాయితీ సిబ్బంది, వలంటీర్లు మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి ప్రభుత్వ కార్యాలయాల మీదుగా బస్టాండు సెంటర్ వరకు జరిగిన ర్యాలీలో ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను వివరిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు విరివిగా వాడుతున్నారని, వాటిపై నిషేధం ఉందని, ప్లాస్టిక్ కవర్లు వాడకం, అమ్మకం, కొనుగోలు జరిగితే వారిపై కఠిన చర్యలతో పాటు జరిమాన వేయడం జరుగుతుందంటూ క్రిష్ణమూర్తి హెచ్చరించారు. సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌దేవానంద్ ఆదేశాల మేరకు ఈ ర్యాలీ నిర్వహించినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పఠాన్ ఇమ్రాన్‌ఖాన్, పంచాయతీ సిబ్బంది, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, వలంటీర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

నేడు ఎన్టీఆర్ వర్ధంతి జయప్రదం చేయండి

లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ నిర్వహణ : ముత్తుముల వెల్లడి

విశాలాంధ్ర-గిద్దలూరు : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీ.శే. నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా స్థానిక విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో బుధవారం లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రక్తదాన శిబిరానికి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి

కలెక్టర్ ఏఎఎస్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు లక్ష్యం మేరకు వేగంగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఏఎఎస్ దినేష్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాల వారీగా ఇళ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది నాటికి నిర్దేశించిన 9700 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా అన్ని చర్యలు తీసు కోవాలని స్పష్టం చేశారు. ఈ నెల 18వ తేదీ నుంచి ముహూర్తాలు బాగుంటాయని ప్రజలు విశ్వసిస్తున్నందున ఇళ్ల నిర్మాణాలు కూడా వేగం పుంజుకునేలాగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. తగిన సమయం ఉన్నందున ప్రణాళికి బద్ధంగా పనిచేయాలని అన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రతిరోజు లబ్దిదారులతో మాట్లాడుతూ వారికి అవసరమైన సహాయం ప్రభుత్వం నుంచి త్వరగా అందేలా ఉన్నతాధికారులకు నివేదించాలని చెప్పారు. ఉన్నతాధికారులు కూడా కమాండ్ కంట్రోలింగ్ సెంటర్ నుంచి క్షేత్రస్థాయి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. విధుల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యంగా వుంటే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పూర్తయిన నిర్మాణ దశలకు సంబంధించిన బిల్లులను ఎప్పటి కప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ పేరయ్య, ఈఈలు, డీఈఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.

విద్యతో అసమానతలు తొలగించవచ్చు

- మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : విద్యతో అసమానతలు అన్నీ తొలిగిపోతాయని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి అదిములపు సురేష్ అన్నారు. త్రిపురాంతకం మండలం మేడపి అంబేద్కర్ నగర్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహా విష్కరణలో ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. ముందుగా తప్పట్లతో, డీజేతో మంత్రి సురేష్‌కి మహిళలు, పిల్లలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి సురేష్‌కి ఘన స్వాగతం పలికారు. ముందుగా అంబేద్కర్ నగర వాసులు ఏర్పాటు చేసిన అంబేత్కర్ విగ్రహానికి వున్న ముసుగును తొలగించి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. సమావేశంలో ముందుగా అనేక మంది వక్తలు మాట్లాడుతూ అంబేత్కర్ తరువాత అధిక విద్యను అభ్యసించిన వ్యక్తి మంత్రి సురేష్ అని కొనియాడారు. మంత్రి సురేష్ చొరవతో విగ్రహాన్ని రహదారికి పక్కన నిర్మించగలిగామని తెలిపారు. అనంతరం మంత్రి సురేష్ మాట్లాడుతూ అంబేద్కర్ కొందరికే సంబందించిన వ్యక్తి కాదు, ఆయన ఈ దేశ సంపద అని మంత్రి సురేష్ కొనియాడారు. ఆయన విగ్రహం గిరిజన దళిత వాడల్లో ఉంటుందని అనుకుంటే పొరపాటు అని అన్నారు. యర్రగొండ పాలెం నియోజకవర్గంలో 25 అడుగుల నిలువెత్తు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలనేది నా కోరిక అని అన్నారు. రాష్ట్రానికి అంబేద్కర్ స్ఫూర్తిని తెలియజేయాలనీ విజయవాడ నడిబొడ్డున మన ప్రభుత్వం 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తోంది అన్నారు. ఎక్కడో హరిజన వాడలో కాదు విజయవాడ నడిబొడ్డున స్వరాజ్ మైదాన్‌లో ఏర్పాటు చేస్తూ అంబేద్కర్‌కు నిజమైన నివాళి అర్పించిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని మంత్రి సురేష్ అన్నారు. నేను ఈ స్థాయిలో ఉండటానికి అంబేద్కర్ పెట్టిన భిక్ష అని మంత్రి అన్నారు. తమ పరిధిలో కూడా అనేక అసమానతలు ఎదుర్కొన్నామని అన్నారు. మేడపి సర్పంచ్ గుమ్మ ఎల్లమ్మ, యంపిపి కోట్ల సుబ్బారెడ్డి, జడ్పీటిసి మాకం జాన్ పాల్, మండల పార్టీ కన్వీనర్ పోలిరెడ్డి, కో కన్వీనర్ ఎల్లారెడ్డి, డాక్టర్ శ్రీనివాసరావ, గ్రామ అంబేద్కర్ యూత్ పాల్గొన్నారు.

స్ఫూర్తిదాయకం నిత్య అన్నదానం!

విశాలాంధ్ర-ఒంగోలు : శివం ఫౌండేషన్ వారు వానొచ్చినా, వరదొచ్చినా ఏరోజు ఆగకుండా 200 రోజులుగా నిరంతరాయంగా నగరంలో అనాధలకు అన్నదానం చేయడం సమాజానికి స్ఫూర్తిదాయకమని ట్రాఫిక్ డిఎస్పీ విక్రం శ్రీనివాసరావు అన్నారు. వీరు సంచార వాహనం ఏర్పాటు చేసి, నగరంలోని పలు ప్రాంతాల్లో అనాధలకు, పేదలకు 200 మందికి పైగా నిత్య అన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా చేస్తున్నారని వీరికి దాతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి ఆధ్వర్యం లో మంగళవారం నిత్య అన్నదానం ప్రారంభించి.. 200 రోజులైన సందర్భంగా రైల్వే స్టేషన్ వద్ద వేడుకలు నిర్వహించారు. అతిథులుగా హాజరైన ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పి విక్రమ్ శ్రీనివాసరావు ఐటీసీ కాంట్రాక్టర్ మండవ మురళీకృష్ణ కేక్ కట్ చేసి పేదలకు అనాధలకు యాచకులకు అన్నదానం తోపాటు దుప్పట్లు పంపిణీ చేశారు. మండవ మురళీ కృష్ణ మాట్లాడుతూ.. సాటి మనిషికి సహాయపడిన సంతృప్తి ఏ పనిలో ఉండదన్నారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ.. ఈ నిత్య అన్నదానానికి దాతలు విరాళం ఇస్తే వారి పుట్టిన రోజులు, పెళ్ళి రోజులకు ఇక్కడ అన్నదానం చేస్తారనన్నారు. సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్ల మధు. డాక్టర్ మొగిలి దేవ,మండవ సుబ్బారావు,కోసూరి శ్రీదేవి, మారెళ్ళ వెంకటరావు .తన్నీరు సురేష్, కొమ్మి రమణయ్య,మన్నం శేషయ్య .నల్లూరి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న శివం ఫౌండేషన్ ప్రతినిధులు

ఒంగోలు జాతి పశు పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-మద్దిపూడి : సంక్రాంతి సందర్భంగా మద్దిపూడి మండలంలోని గుండ్ల సముద్రంలో మూడవసారి జరిగిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీల్లో ప్రకాశం జిల్లా గిత్తలు తమ ప్రతిభను చాటాయి. ఆది సోమవారాల్లో జరిగిన పోటీలను స్పేస్ విజన్ విజన్ అధినేత తూమాటి వెంకట నరసింహారెడ్డి ఎడ్ల పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి పోటీలు నిర్వహించడం సంతోషకర మన్నారు. సోమవారం రాత్రి ముగి యడంతో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో వైయస్సార్ కడప జిల్లాకు చెందిన అనువారిపల్లి గ్రామానికి చెందిన శీలం జగన్మోహన్‌రెడ్డి ప్రధమ బహుమతి 40 వేలు గెలుచుకుంది. ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం సుంకేసుల గ్రామానికి చెందిన ముద్దపాటి శ్రీనివాసులు ఎద్దు లు రెండో బహుమతి 35000 గెలుచుకున్నారు. బేస్తవారిపేట మండలం జెసి అగ్రహారం గ్రామానికి చెందిన లకు శివ నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలంకు చెందిన షేక్ జాఫర్ సాహెబ్ ఎడ్లు రెండు టీములు సమానంగా రావడంతో 27500 కైవసం చేసుకున్నారు. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం జే పుల్లలచెరువు గ్రామానికి చెందిన నక్క అశోక్ ఎద్దులు పదిహేను వేల రూపాయలు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా వాకా సుబ్బారెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కొండేపి సీఐ శ్రీని వాసరావు, మండల ఎస్సై పి.అంకమ్మరావు ఎలాంటి సంఘటన జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బి మురళీకృష్ణ ఏ కృష్ణారెడ్డి, వి.అంజిరెడ్డి, ఎం సుబ్బారెడ్డి తదితర నాయకులు పలువురు పాల్గొన్నారు. పోటీలు తిలకించడానికి పలు ప్రాంతాల నుండి ప్రజలు విరివిగా పాల్గొన్నారు.

ఏడీని కలిసిన ఏపీటీజే నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఎయిడెడ్ ఉపాధ్యాయుల సర్ ప్లస్ జాబితా విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె వెంకట్రావు, సిహెచ్ ప్రభాకరరెడ్డి డిమాండ్ చేశారు. ఎడి కార్యాయంలో ఎడిని ఎపిటిజి నాయకులు మంగళవారం కలిశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రస్తుతం పని చేయుచున్న 150 ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేయుచున్న 650 మంది ఉపాధ్యాయ సిబ్బందిలో ప్రతి పాఠశాల నుంచి జీవో నెంబర్ వన్ ప్రకారం మిగులుగా తేలిన ఉపాధ్యాయుల లిస్టును వెంటనే విడుదల చేయాలని, సీనియార్టీ ప్రాతిపదికన కౌన్సిలింగ్ జరిపి ప్రభుత్వ పాఠశాలల్లో సర్దుబాటు చేయాలని కోరారు.

సీతారాంపురంలో మెగా క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో సోమవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వ రరెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టోర్న మెంట్‌లో మొదటి బహుమతి గెలిచిన సీతారాంపురం టీం సభ్యులకు సాని కొమ్ము వెంకటేశ్వరరెడ్డి మేనమామ ప్రముఖ పారిశ్రాయేకవేత్త తాని గుండాల లక్ష్మిరెడ్డి చేతుల మీదగా 30116 రూపాయలు బహుమతిగా అందచేయడం జరిగింది. అలానే రెండవ బహుమతి గెలుపొందిన ఉస్సుల్లపల్లి టీం సభ్యులకు హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి చేతుల మీదుగా 20116 రూపాయలు బహుమతిగా అందచేయడం జరిగింది. అలానే మ్యాన్ ఆఫ్ ద శిరీష్‌కు గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు సీతారాంపురం హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి చేతుల మీదుగా 3116 రూపాయలు బహుమతిగా అందచేయడం జరిగింది. అలానే సీల్డ్ దాత అంద్రా కనకరాజు 5000 రూపాయలు విరాళంగా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, చింతలచెరువు శ్రీనివాసరెడ్డి, కనకరాజు, భాష, మరియు సీతారాంపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వ అసమర్థ పనితీరును ఎండగట్టాలి

విశాలాంధ్ర-అద్దంకి : సోషల్ మీడియా వేదికగా వైకాపా ప్రభుత్వ అసమర్థ పనితీరును ఎండగట్టాలని టీటీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అద్దంకి నియోజకవర్గ సోషల్ మీడియా ప్రతినిధులకు సూచించారు. మంగళవారం అద్దంకి నియోజకవర్గ టీటీపీ సోషల్ మీడియా ప్రతినిధులు హైదరాబాదులో నారా లోకేష్‌ను కలిశారు. లోకేష్ వారితో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో యువతే ముఖ్యపాత్ర పోషించాలని, వైకాపా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను గ్రామస్థాయిలో ప్రతి ఇంటికి తీసుకెళ్ళాలని సూచించారు. మైనారిటీల సంక్షేమ పథకాలను నిలిపివేయడం, బడ్జెట్‌లో మైనారిటీ సంక్షేమానికి కేటాయించిన నిధులను దారి మళ్ళించడంపై ప్రతి మైనారిటీ సోదరుని ఇంటింటికి వెళ్ళి జరిగిన అన్యాయాన్ని వివరించాలన్నారు. రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని, మైనారిటీలకు అండగా వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు మరెన్నో సంక్షేమ పథకాలతో ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుస్తామని, రాజకీయంగా మైనార్టీలకు సముచిత స్థానం కల్పిస్తామని లోకేష్ చెప్పినట్లు సోషల్ మీడియా నేతలు తెలియజేశారు. లోకేష్‌ను కలసినవారిలో నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు షేక్ కరీముల్లా, బాపట్ల పార్లమెంట్ మైనారిటీ సెల్ కార్యదర్శి బాజీ మసూద్, అద్దంకి మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ కరీముల్లా, మీరావలి, ఖాదర్‌బాషా, ఈసా పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు నరసింహారెడ్డి మృతి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని కూటగుండ్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి తండ్రి నరసింహారెడ్డి అనారోగ్యముతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తండ్రి నర్సారెడ్డి మరియు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి కలసి నరసింహారెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అదే రోజున కిచంపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ఏలూరి శ్రీనివాస్ రెడ్డి అన్న సుబ్బారెడ్డి గుండెపోటుతో ఆకస్మి కంగా మృతి చెందడం జరిగింది. అలానే విషయం తెలుసుకొని సుబ్బారెడ్డి పార్థివ దేహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మురహరి నరసయ్య, రెడ్డెం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, పుల్లారెడ్డి, దొడ్డ బాలకృష్ణ, గంగిరెడ్డి వెంకటరెడ్డి, రాములన్న, డి.వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాలుగు తరాల బంధం

- అనుభూతులు పంచుకున్న కుటుంబ సమ్మేళనం
- ఆశీర్వదించిన నల్లమల

విశాలాంధ్ర-కొమరోలు : నల్లమలలోని నరసింహుని కొండ నాలుగు తరాల ఆత్మీయ సమ్మేళనానికి మురిసిపోయింది. పంచుకున్న హృదయాంతరాలలో దాగిన భాందవ్యానుభూతులకు పులకించి పోయింది. చెన్నారెడ్డి కుటుంబ తరాల ఆత్మీయానురాగాలకు తన్మయత్వం చెందింది. ఆ కుటుంబ వారసుల ఐక్యతకు అలరించి ఆశీర్వచనం పలికింది. దాయాదుల మధ్య ఎడతెగని ఘర్షణలతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్న వేళ చెన్నారెడ్డి కుటుంబ సభ్యుల కలయిక ఆలోచింపచేస్తోంది. జీవన పోరాటంలో తలో దిక్కున ఉన్న వారిని సంక్రాంతి ఏకం చేయడం తెలుగు వారి ఉమ్మడి కుటుంబ పునాదుల వాసనలు విరజిమ్మాయి. మండలంలోని నల్లగుంట ఎంపీటీసీ చెన్నారెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో తనకుటుంబ సభ్యుల సమ్మేళనం నల్లమలలోని తమ కుల దైవం నరసింహ స్వామి ప్రాంగంణంలో మంగళవారం నిర్వహించారు. ఆ కుటుంబ వృద్దులు, వారి వారసులు, మనుమలు, మునిమనుమళ్ళు, మన్మరాళ్లను చూసుకుంటూ మురిసిపోయారు. ఆడ పడుచులకు పుట్టింటి సారె ఇంచి వారి సోదరులు తమ ప్రేమను పంచారు. అల్లుళ్లకు నూతన వస్త్రాలు కట్టబెట్టి గౌరవ మర్యాదలు చూపారు. తరాల కుటుంబ సాంప్రదయాలు, వాటి విలువల గురుంచి పెద్దలు వివరించి భవిష్య వారసుల్లో, ఐక్యతకు పునాదులు వేశారు. అక్కడే అందరూ కలిసి భోజనాలు తయారు చేసుకుని సహపంక్తి భోజనాలు చేసారు. అంతక ముందు సడలని తమ ఆత్మీయత అనురాగాలు కలకాలం కొనసాగాలని నరసింహ స్వామికి మొక్కులు చెల్లించారు.

దేశాన్ని అభివృద్ధి చేసింది కాంగ్రెస్

విశాలాంధ్ర-చీరాల : దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి అభివృద్ధి పథంలో నడిపింది కాంగ్రెస్ పార్టీయేనని నేటి పాలకులు అభివృద్ధి చేయడం మాని దేశాన్ని తాకట్టు పెట్టే పనిలో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. మంగళవారం అంబేద్కర్ భవన్‌లో జిల్లా స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జేడీ శీలం, దేవరపల్లి రంగారావులు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కేంద్రంలో నరేంద్ర మోదీ పాలన వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసేలా ఉందని అన్నారు. ప్రజలు వీళ్ళ పాలన చూసాక కాంగ్రెస్ పార్టీ పాలనే చాలా బాగుందని అనుకుంటున్నారని అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే కాంగ్రెస్ పార్టీకే ప్రజలు పట్టం కడతారని, ప్రభుత్వాలు రాష్ట్రమైన కేంద్రమైన భవిష్యత్తు తరాలు బాగుండేలా అభివృద్ధి చేయాలని తాత్కాలిక పథకాలు అనవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీపట్టణ అధ్యక్షులు బండ్లమూడి విజయ్ కుమార్, పీసిసి మెంబర్ సయ్యద్ అలీం బాబు, రూరల్ అధ్యక్షులు మద్ది శ్రీనివాసరావు, వేటపాలెం మండల అధ్యక్షులు బండ్ల శ్రీనివాసరావు, నియోజక వర్గ మహిళాధ్యక్షురాలు కర్ర యాని గ్రేస్, ప్రధాన కార్యదర్శి మాదాల వైష్ణవి, యువనాయకులు దేవరపల్లి అరవింద్, ప్రచార కమిటీ సభ్యులు దొడ్డ బ్రహ్మానందం, దాసి పీటర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE MARKAPUR
I.A.NO.45/2022 IN O.S.No. 12/2004
Kalagotla Chinakka (died) and 4 others - Petitioners/ Plaintiff.
Vs.
Kalagotla Jameela & 39 others - Respondents/ Defendants.
బహిరంగ ప్రకటన
ఇందుమూలంగా యావన్నంది ప్రజలకు తెలియజేయుట ఏమనగా కడప జిల్లా, ప్రొద్దుటూరు మండలం & టౌను నివాసి అయిన నా క్లయింటు కందనూరు ఇమామ్ సాహెబ్ గారి భార్య జహీరా గారు ఇచ్చిన సంజాయిషీ మేరకు పై నెంబరు దావాలో 3వ వాది మరియు **1,2,4 & 5** ఇతర వాదులు కలిసి ప్రతివాదులైన 1 నుండి 41 మంది అయిన మీ పై దావా షెడ్యూలు ఆస్తిని భాగపంపిణీ నిమిత్తము కోర్టులో దావా దాఖలు చేయగా, నోటీసు నిమిత్తము ప్రతివాదులు అయిన **9,10,13,29, 30,31,40 & 41** అనగా కొమరోలు గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా వాస్తవ్యులు అయిన **(9) జూటూరు సుబ్బారాయుడు, (10) దేవర శ్రీరాములు, (13) షేక్ భాషా, (29) నారుబోయిన శివశంకర రావు, (30) ఆలమూరి సంజీవరెడ్డి, (31) ఏరువ వెంకటేశ్వరరెడ్డి, (40) షేక్ ఖాజా పీరా, మరియు (41) తుమ్మల పెంట శివకుమారి** లకు కోర్టు నుంచి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ, జారీకానందున పై కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా జారీ చేయించమని ఉత్తర్వులు ఇచ్చి నందున నీకు నోటీసు నిమిత్తము **తేది. 20-01-2023** కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం 10.30 ని॥** లకు మీరు స్వయంగా కాని, అడ్వకేటు ద్వారా కాని పై కోర్టువారి ఎదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేని యెడల ఆ రోజున మీ పరోక్షమునందు కేసు విచారించి, తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
(కోర్టువారి అనుమతితో)
పి. రామమోహన్, కె. నరేంద్రనాథ్ అడ్వకేట్స్,
మార్కాపురం, మార్కాపురం,
17-01-2023. సెల్ : 7981413095.

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE MARKAPUR
I.A.NO.46/2022 IN O.S.No. 12/2004
Kalagotla Chinakka (died) and 4 others - Petitioners/ Plaintiff.
Vs.
Kalagotla Jameela & 39 others - Respondents/ Defendants.
బహిరంగ ప్రకటన
ఇందుమూలంగా యావన్నంది ప్రజలకు తెలియజేయుట ఏమనగా కడప జిల్లా, ప్రొద్దుటూరు మండలం & టౌను నివాసి అయిన నా క్లయింటు కందనూరు ఇమామ్ సాహెబ్ గారి భార్య జహీరా గారు ఇచ్చిన సంజాయిషీ మేరకు పై నెంబరు దావాలో 3వ వాది మరియు **1,2,4 & 5** ఇతర వాదులు కలిసి ప్రతివాదులైన 1 నుండి 41 మంది అయిన మీ పై దావా షెడ్యూలు ఆస్తిని భాగపంపిణీ నిమిత్తము కోర్టులో దావా దాఖలు చేయగా, నోటీసు నిమిత్తము ప్రతివాదులు అయిన **9,10,13,29, 30,31,40 & 41** అనగా కొమరోలు గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా వాస్తవ్యులు అయిన **(9) జూటూరు సుబ్బారాయుడు,(10) దేవర శ్రీరాములు, (13) షేక్ భాషా, (29) నారుబోయిన శివశంకర రావు, (30) ఆలమూరి సంజీవరెడ్డి, (31) ఏరువ వెంకటేశ్వరరెడ్డి, (40) షేక్ ఖాజా పీరా, మరియు (41) తుమ్మల పెంట శివకుమారి** లకు కోర్టు నుంచి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ, జారీకానందున పై కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా జారీ చేయించమని ఉత్తర్వులు ఇచ్చినందున నీకు నోటీసు నిమిత్తము **తేది. 20-01-2023** కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం 10.30 ని॥** లకు మీరు స్వయంగా కాని, అడ్వకేటు ద్వారా కాని పై కోర్టువారి ఎదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేని యెడల ఆ రోజున మీ పరోక్షమునందు కేసు విచారించి, తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.
(కోర్టువారి అనుమతితో)
పి. రామమోహన్, కె. నరేంద్రనాథ్ అడ్వకేట్స్,
మార్కాపురం, మార్కాపురం,
17-01-2023. సెల్ : 7981413095.

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE MARKAPUR
I.A.NO.47/2022 IN O.S.No. 12/2004
Kalagotla Chinakka (died) and 4 others - Petitioners/ Plaintiff.
Vs.
Kalagotla Jameela & 39 others - Respondents/ Defendants.
బహిరంగ ప్రకటన
ఇందుమూలంగా యావన్నంది ప్రజలకు తెలియజేయుట ఏమనగా కడప జిల్లా, ప్రొద్దుటూరు మండలం & టౌను నివాసి అయిన నా క్లయింటు కందనూరు ఇమామ్ సాహెబ్ గారి భార్య జహీరా గారు ఇచ్చిన సంజాయిషీ మేరకు పై నెంబరు దావాలో 3వ వాది మరియు **1,2,4 & 5** ఇతర వాదులు కలిసి ప్రతివాదులైన 1 నుండి 41 మంది అయిన మీ పై దావా షెడ్యూలు ఆస్తిని భాగపంపిణీ నిమిత్తము కోర్టులో దావా దాఖలు చేయగా, నోటీసు నిమిత్తము ప్రతివాదులు అయిన **9,10,13,29, 30,31,40 & 41** అనగా కొమరోలు గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా వాస్తవ్యులు అయిన **(9) జూటూరు సుబ్బారాయుడు, (10) దేవర శ్రీ రాములు, (13) షేక్ భాషా, (29) నారుబోయిన శివశంకరరావు, (30) ఆలమూరి సంజీవరెడ్డి, (31) ఏరువ వెంకటేశ్వరరెడ్డి, (40) షేక్ ఖాజా పీరా, మరియు (41) తుమ్మల పెంట శివకుమారి** లకు కోర్టు నుంచి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ, జారీకానందున పై కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా జారీ చేయించమని ఉత్తర్వులు ఇచ్చినందున నీకు నోటీసు నిమిత్తము **తేది. 20-01-2023** కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా కాని, అడ్వకేటు ద్వారా కాని పై కోర్టువారి ఎదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేని యెడల ఆ రోజున మీ పరోక్షమునందు కేసు విచారించి, తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.
(కోర్టువారి అనుమతితో)
పి. రామమోహన్, కె. నరేంద్రనాథ్
మార్కాపురం, అడ్వకేట్స్, మార్కాపురం,
17-01-2023. సెల్ : 7981413095.

హై ప్రెజర్ ఇన్సులేటర్లు పంపిణీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు మంగళవారం 12 గ్రామ సచివాలయాలకు మంజూరు కాబడిన హై ప్రెజర్ టాయిలెట్ క్లీనర్స్ మరియు ఇన్సులేటర్లను హనుమంతునిపాడు మండల మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, సూరిశెట్టి నారాయణ స్వామి, మద్ది తిరుపతయ్య పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్ వర్ధంతి జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాళ్లూరు : తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశ దిశల వ్యాపింప చేసిన మహనీయులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలు బుధవారం మండల కేంద్రమైన తాళ్లూరులో ఘనంగా నిర్వహించబడుతున్నాయని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రమైన తాళ్లూరులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడుతున్నాయని, తదుపరి తూర్పు గంగవరం గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించ బడుతుందని ఈ కార్యక్రమాలకు దర్శి మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు హాజరవుతున్నారని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, వివిధ గ్రామాల తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొని వేడుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సబ్‌ప్లాన్ అమలు చేయండి

విశాలాంధ్ర-చీరాల : దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎస్సి, ఎస్టి, సబ్ ప్లాన్‌ని ప్రభుత్వాలు శాశ్వతంగా అమలుచేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని, బీసీలు ముస్లింలకు కేటాయించిన నిధులను దారిమళ్లించి వేర్వేరు పథకాలకు వినియోగిస్తున్నారని, తక్షణమే ఎస్సి, ఎస్టి, సబ్ ప్లాన్‌ను శాశ్వతంగా కొనసాగించాలని, నిధులు కింది స్థాయిలో దళితులకు అందేలా చర్యలు తీసుకోవాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని అన్నారు. చీరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని ఆధ్వర్యంలో ఎస్సి, ఎస్టి, సబ్ ప్లాన్‌ని అమలుచేయాలని కోరుతూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు టీడీపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : టీడీపీ యవ స్థాపకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 27వ వర్ధంతి సందర్భంగా నేడు స్థానిక టీడీపీ కార్యాలయం నందు రక్తదాన శిబిరం మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల టిడిపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు తెలిపారు. ముఖ్యఅతిధులుగా సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ బియన్ విజయ్ కుమార్ ఒంగోలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు నూకసాని బాలాజీ తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపీ కార్యకర్తలు నందమూరి అభి మానులు ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

చీరాల సీటు దళితులకు కేటాయించండి

విశాలాంధ్ర-చీరాల : చీరాల నియోజకవర్గంలో దళితులకు అసెంబ్లీ సీటు కేటాయించాలని జనసేన నాయకులు గూడూరు శివరామప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ చిరంజీవి అభిమానిగా, ప్రజారాజ్యం పార్టీలో కీలకపాత్ర పోషించానని అలాగే జనసేన నాయకుడిగా పార్టీ పెట్టిన నాటి నుంచి జెండా మోస్తూ ప్రతి కార్యక్రమాన్ని ప్రజలవద్దకు తీసుకెళ్తున్నానని అన్నారు. చీరాలలో అత్యధికంగా ఎస్‌సిలు ఉన్నారని ఇక్కడ అసెంబ్లీ సిటు కేటాయిస్తే బీసీలను కలుపుకుని పార్టీని గెలిపిస్తానని అన్నారు.

పప్పుల దేవదాసు సేవలు పార్టీకి మరింత చేరువ కావాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై నిరంతరాయంగా జరుగుతున్న పోలీసుల అరాచకాలు, అక్రమ అరెస్టుల నుండి రక్షణ కల్పిస్తున్న న్యాయ వ్యవస్థలోకి నూతనంగా అడుగుపెట్టిన పప్పుల దేవదాసు సేవలు పార్టీకి మరింత చేరువు కావాలని జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నూతనంగా న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించిన టీడీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పప్పుల దేవదాసుని సన్మానించారు. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కష్టపడి న్యాయ శాస్త్రము నందు పట్టాను పొంది బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నందు అడ్వకేట్‌గా నమోదు పొందారన్నారు.

యాచకులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం వద్ద మంగళవారం భగీరథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాట్లాడుతూ చలికాలంలో యాచకులు చలికి ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ప్రభుత్వం ఒక్కొక్క గృహానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్

విశాలాంధ్ర-యరగొండపాలెం : గృహ నిర్మాణానికి ఒక్కొక్క లబ్ధిదారుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు జరిగే సీపీఐ పోరుబాటలో భాగంగా మంగళవారం జగనన్న లబ్ధిదారులతో యర్రగొండపాలెంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదవారికి గృహాలు నిర్మిస్తామని చెప్పి తర్వాత మాట మార్చి నిర్మించుకోవాలని చెప్పటం సరైన పద్ధతి కాదన్నారు. ఒక్కొక్క గృహానికిరూ. 1.80 లక్షలు మాత్రమే మంజూరు చేసింది. ప్రస్తుత పరిస్థితులలో బేస్ మట్టం వరకే సరి పోతున్నాయి. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలమైన మాకు నివాస ప్రాంతాల నుంచి ఎంతో దూర ప్రాంతంలో ఇంటి స్థలం కేటాయించినప్పటికీ అద్దె కట్టలేని మేము సొంత ఇంటికాడ నెరవేరుతుందనే ఆశతో ఎదురు చూస్తున్నాము. కావున ప్రభుత్వం ఒక గృహానికి రూ.5 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జగనన్న కాలనీలో తాగు నీరు, మురుగునీటిపారుదల, విద్యుత్ సౌకర్యం, రోడ్లు, చెత్త తరలింపు తదితర మౌలిక వస్తువులు కల్పించాలని ఆయన కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి గురవయ పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర-చీరాల : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు చీరాల బస్టాండ్ సెంటర్లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తామని టీటీడీ కళ్యాణ మంటపంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తామని చీరాల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మద్దులూరి మాలకొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ బాధ్యులు, నాయకులు, నందమూరి అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

నాటక రంగంపై సామాజిక చైతన్యం తీసుకురావాలి

విశాలాంధ్ర-యద్దనపూడి : గ్రామీణ ప్రాంతాల్లో నాటిక రంగంపై సామాజిక చైతన్యాన్ని తీసుకురావాలి బాధ్యత ఎంతైనా ఉన్నదనీ ప్రముఖ పారిశ్రామికవేత్త రాఘవయ్య చౌదరి, గోరంట్ల రవికుమార్ అన్నారు. మండలంలోని అనంతవరం గ్రామం లో ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో గుదే పాండురంగారావు అధ్యక్షతన జరుగుతున్న నాటిక పోటీలను ముఖ్య అతిథులుగా హాజరైనారు. గ్రామానికి చెందిన వరంగల్ నిట్ (హెచ్ఏజి) ఆచార్యులు డాక్టర్ పోపూరి బంగారు బాబును గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. నాటికల్లో సందేశాలను గ్రహించి కొంతమంది అయినా మంచి మార్గంలో పయనిస్తే తమ లక్ష్యం నెరవేరినట్లేనని అన్నారు. నాటికల్లో స్త్రీ ఔన్నత్యాన్ని ఇనుమడింపజేసేలా మంచి నాట కాలు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం ఆచార్య పోపూరి బంగారు బాబుని ఘనంగా సత్కరించారు. చైతన్య కళాభారతి కరీంనగర్ వారి చీకటి పువ్వు, సాయి ఆర్ట్స్ కొలకలూరు వారి గమ్యస్థానాల వైపు, అంజలి రాథోడ్ థియేటర్ చిలకలూరి పేట వారి నాన్న నేనొచ్చేస్తా నాటికలు చక్కని సందేశంతో ప్రదర్శించారు. కందిమళ్ళ సాంబశివరావు, ఈశ్వర ప్రసాద్, గుదే హరిప్రసాదరావు గుదే వెంకటసుబ్బారావు, గుదే శ్రీనివాసరావు, గుదే తారక రామారావు కొరటాల వంశీకృష్ణ మండల సుబ్బారావు మద్దినేని జయ రామకృష్ణ రావి శ్రీనివాసరావు పెరవల్లి కోటిరావు పర్యవేక్షణ నిర్వహించారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర, తెనాలి :
సంక్రాంతి సందర్భంగా వైకుంఠపురంలోని వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో స్వామివారి తెప్పోత్సవం నిజాంపట్నం కాలువలో నిర్వహించారు. తొలుత తెప్పోత్సవాన్ని సి.ఐ. చంద్రశేఖర్ ప్రారంభించారు. అర్చకులు సత్యన్నారాయణ, గౌతమ్ అళహరి, రవికుమార్‌లు పూజలు నిర్వహించారు. కొత్తవంతెన, మార్కెట్ వంతెన, గంగానమ్మపేట వంతెనల వద్ద భక్తులు స్వామివారిని విశేషంగా దర్శించుకున్నారు. సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం వద్ద డియస్‌పి స్రవంతిరాయ్ పూజలు చేశారు. ఆలయ ఇ.ఓ. తిమ్మానాయుడు పర్యవేక్షించారు. బాలాజీరావుపేట అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు దుర్గా హరిబాబు అభిషేకాలు చేశారు. కొల్లిపర కళానిలయం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. వైయస్‌ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి గుదిబండి చినవెంకట రెడ్డి, సంగీత దర్శకులు బొల్లిముంత కృష్ణ, చిన వెంకటరెడ్డి, జొన్నల అమ్మిరెడ్డి, బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి విజేతలకు బహుమతులను అందజేశారు.

రోహిత్ వేములది మనువాద హత్యే

ఏఐఎస్ఎఫ్ నాయకుడు బందెల నాసర్ జీ

విశాలాంధ్ర-గుంటూరు : రోహిత్ వేములది మనువాద హత్యేనని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ అన్నారు.స్థానిక మల్లయ్యలింగంభవన్‌లో రోహిత్ వేముల చిత్రపటానికి ఏఐఎస్ఎఫ్ నాయకులు మంగళవారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాసర్ జీ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎన్నో ఆశలతో చదువును అభ్యసించి ఉన్నత స్థాయికి వెళ్ళాలని అడుగు పెట్టి అక్కడ మనువాదులకు వ్యతిరేకంగా పోరాడి కులవివక్షకు గురై ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద సిద్ధాంతానికి వ్యతిరేకంగా పోరాడి, తనను హాస్టల్ నుంచి సస్పెండ్ చేసిన కూడా ఆత్మస్థైర్యం కోల్పోకుండా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తితో దీక్షకు కూర్చొని చివరికి మనువాదుల వల్ల ఆత్మహత్య చేసుకొని ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో అనేకమంది ఎంపీలు రోహిత్ ఆత్మహత్యపై గళం ఎత్తినప్పటికి 7 సంవత్సరాలు అవుతున్న కూడా ఆ కుటుంబానికి న్యాయం జరగలేదని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.

పేదలకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర, తెనాలి : వైయస్ఆర్ సిపి యువనాయకుడు షేక్ గౌస్ ఆధ్వర్యంలో షేక్ పెద్ద ఖాజావలి వర్ధంతి సభ మంగళవారం జరిగింది. నియోజకవర్గ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్.. ఖాజావలి సేవలు వివరించారు. తండ్రి జ్ఞాపకార్థం కుమారుడు షేక్ గౌస్ పేదలకు నిత్యావసర సరుకులను శివకుమార్ చేతుల మీదుగా అందజేశారు.

'మెడికల్' విద్యార్థికి సాయం

విశాలాంధ్ర, వినుకొండ: బొల్లాపల్లి మండలం ముగాచింతలపాలెం పంచాయతీ పరిధిలో గంగులపాలెంకు చెందిన మాదినేని నాసరయ్య 2022 నీట్‌లో ర్యాంక్ సాధించి వైజాగ్ ఆంధ్ర మెడికల్ కళాశాలలో మెడికల్ సీట్ సాధించాడు. మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు మంగళవారం విద్యార్థిని అభినందించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నాగేశ్వరరావు, జరపాల గోవిందు నాయక్, పెసల వెంకటనారాయణ, ఆళ్ల మన్నయ్య, కాట్ల సుబ్బయ్య, బాబు, ప్రభు,వెంకట కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే వేగవంతం చేయాలి

విశాలాంధ్ర, ప్రత్తిపాడు : వై. యస్. ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు ,భూ రక్ష రీ సర్వే వేగవంతం చేయాలని సంయుక్త కలెక్టర్ రాజ్ కుమారి పేర్కొన్నారు. స్థానిక ప్రత్తిపాడు తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం జిల్లా , మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని మొత్తం 31 గ్రామాలకు రీ సర్వే చేయాల్సి ఉండగా, మొదట విడతలో 5 గ్రామాలు రీ సర్వే జరిగి భూ హక్కు పత్రాలు పంపిణీ చేయటం జరిగిందన్నారు. మేడికొండూరు మండలములో 10, వట్టిచెరుకూరులో 13, ప్రత్తిపాడులో 2, దుగ్గిరాల మండలములో ఒక గ్రామంలో సర్వే చేయాల్సి ఉందన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ శివన్నారాయణ శర్మ, డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు, తహసీల్దారు యం. లీలా సంజీవ కుమారి, ఇంచార్జి ఎస్ ఎల్ ఓ సిహెచ్. మల్లికార్జున రావు, సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గత మూడు రోజుల నుంచి జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డిలు అందజేశారు. ప్రథమ బహుమతి వైజాగ్ చరన్ జట్టు గెలుపొందగా రెండో బహుమతి గొట్లగట్టు గుమ్మ శ్రీను జట్టు మూడో బహుమతి వింజవర్తిపాడు జట్టు నాలుగో బహుమతి నాగంపల్లి జట్టు ఐదో బహుమతి రెడ్డెంవారిపల్లి జట్టు ఆరో బహుమతి గొట్లగట్టు రాహుల్ టీములు సొంతం చేసుకున్నాయి. రెఫరీలుగా రవీంద్రబాబు బాలగురవయ్య, ఉప్పుటూరు శ్రీనివాసులు, నాగం వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ పోటీలను తిలకించేందుకు గొట్లగట్టు పరిసరాల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణ, జడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు, వైకాపా కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, వైకాపా నాయకులు కార్యకర్తలు గొట్లగట్టు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జూదాలు ప్రోత్సహించి కోట్లు దండుకున్న జగన్

మాజీ ఎమ్మెల్యే ఆంజనేయులు

విశాలాంధ్ర, వినుకొండ: సంక్రాంతి పండుగ సందర్భంగా విశాఖ నుంచి విజయనగరం వరకు వందల ఎకరాల్లో పెద్దపెద్ద గుడారాలు ఏర్పాటుచేసి జూదాలు, క్యాసినోలు ప్రోత్సహించి కోట్ల రూపాయలు జగన్ దండుకున్నారని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పండుగపూజ ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం, జూదాలను ప్రోత్స హించడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యం తాగి అనేకమంది మరణిస్తూ ఆయా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, జగన్ ప్రభుత్వం ప్రజారోగ్యంతో చెలగాటమాడు తుందని విమర్శించారు. రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతాంగం అప్పుల్లో కూరుకుపోయిందని, ఆదు కోవాల్సిన ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్‌లకు మరమ్మత్తులకు నిధులు లేక ఎత్తివేసే పరిస్థితి నెలకొందని అన్నారు.

ముగ్గుల పోటీలు అడ్డుకున్న వైసీపీ

శావల్యాపురం మండలం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సొంత ఊరు వేల్పూరు గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను అడ్డుకోవడం దుర్మార్గమని ఆంజనేయులు అన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో గ్రామ వాసులు ముగ్గుల పోటీలు జరుపుకుంటుంటే జీర్ణించు కోలేని వైసిపి ఉద్దేశపూర్వకంగా పోలీసులు అడ్డుపెట్టుకొని ఆపివేయటం నీచమైన చర్య అన్నారు.

కోనేటిపురం దేవస్థానానికి ఇత్తడి తొడుగు

విశాలాంధ్ర-భట్టిప్రోలు : మండలంలోని కోనేటిపురం గ్రామంలో పునర్నిర్మితమైన దేవస్థానంకు దాతలు ఇత్తడి తొడుగు సమర్పించారు. శ్రీ వెంకటేశ్వర సుబ్రహ్మణ్యేశ్వర దేవస్థానంలో వేంచేసియున్న సుబ్రహ్మణ్యస్వామికి జంట నాగులుకు రేపల్లెకు చెందిన మానేపల్లి వెంకట శివనాగేశ్వరరావు - అనురాధ దంపతలు ఇత్తడి తొడుగును బహుకరించారు. మంగళవారం దేవస్థానంలో మహా సంప్రోక్షణ అనంతరం స్వామివార్లకు ఇత్తడి తొడుగును అలంకరించారు.

ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు ఇవ్వండి

సీపీఐ పోరుబాటలో నేతల డిమాండ్

వినుకొండ పోరు బాటలో పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, గుంటూరులో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర - వినుకొండ: జగనన్న ఇళ్ల లబ్ధిదారుల ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు ఇవ్వాలని, టిడ్కో ఇళ్లకు మౌలిక వసతులు ఏర్పాటు చేసి తక్షణమే పంపిణీ చేయాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా పట్టణంలోని ఒకటో వార్డులో మంగళవారం పార్టీ నాయకులతో కలిసి 'సీపీఐ పోరు బాట' కార్యక్రమాన్ని ప్రారంభించారు. లబ్ధిదారులను కలిసి అర్జీలపై సంతకాలు సేకరించారు. కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు, పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇచ్చి ప్రభుత్వమే గృహాలు కట్టివ్వాలని, లేనియెడల ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు ఇవ్వాలనీ, రూ. లక్ష 80 వేలు ఇంటి నిర్మాణానికి ఏమాత్రం సరిపోవని అన్నారు. తాను అధికారంలోకి వస్తే టిడ్కో గృహాలను ఒక్క రూపాయి తీసుకొని అందరికీ ఉచితంగా పంపిణీ చేస్తానని జగన్ వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ఆయా గృహాలను ఇంతవరకు పంపిణీ చేయలేదని చెప్పారు.

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, జీవో నెంబర్ ఒకటి తెచ్చి ప్రజల హక్కులను ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి అధ్వానంగా మారిందని అన్నారు. కొనే నాథుడు లేక ధాన్యం దళారులకు అమ్ముకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. సీపీఐ నాయకులు పెనిబోయిన వెంకటేశ్వర్లు, బూదాల సాగర్, ఏ. పవన్ కుమార్, షేక్ మస్తాన్, కిషోర్, సాంబయ్య, కె.మల్లికార్జున, నల్లబోతుల శ్రీను, జల్లెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు స్వాధీనపరచండి

విశాలాంధ్ర-గుంటూరు: జగనన్న కాలనీ లబ్ధిదారు లకు రూ.1.80 లక్షలు బదులు రూ.5 లక్షలు ఇవ్వాలని, టిడ్కో గృహాలను సత్వరమే స్వాధీన పరచాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మల్లయ్యలింగంభవన్‌లో మంగళవారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ నెల 30వరకు సంతకాల సేకరణ, రౌండ్ టేబుల్ సమావేశం, ఫిబ్రవరి 6న లబ్ధిదారుల్ని సమీకరించి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం, 22న రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులని పెద్దఎత్తున సమీకరించి విజయవాడ నగరంలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు వివరించారు. సత్వరమే టిడ్కో గృహాలు లబ్ధిదారులకు స్వాధీనపరచాలని అనేక మార్లు ఉద్యమిం చినా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదన్నారు. రూ.50 వేలు, లక్ష రూపాయలు అప్పు చేసి సొంత ఇంటి కల నెరవేరుతుందని ఆలోచనతో పేద, మధ్యతరగతి ప్రజలు ఆనాటి ప్రభుత్వానికి చెల్లించారని, కానీ జగన్ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా వారిని ఇబ్బందిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇల్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చి నేడు ఇల్లు కట్టలేని పరిస్థితులలో ప్రభుత్వం తిరిగి స్థలాన్ని స్వాధీన పరుచుకుంటుందని వలంటీర్ల ద్వారా బెదిరింపు లకు గురిచేయడం తగదన్నారు. సీపీఐ నాయకులు నూతలపాటి చిన్న, ఆకిటి అరుణ్‌కుమార్, రావుల అంజిబాబు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరులో...

తాడికొండలో..

వాగ్దానం విస్మరించడం తగదు

విశాలాంధ్ర-పొన్నూరు : జగనన్న గృహాలకు రూ.5 లక్షలు ఇవ్వాలని, టిడ్కో ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు స్వాధీన పరచాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్య నారాయణ డిమాండ్ చేశారు. సీపీఐ పోరుబాట వాల్ పోస్టర్లను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం పుప్పాల మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేపట్టి 90 శాతం పూర్తి చేసిన టిడ్కో ఇళ్లను మిగతా 10 శాతం పూర్తి చేసి వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ 30 లక్షల ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తానని, మొదటి విడత 15 లక్షల గృహాలు రెండవ విడత 15 లక్షల గృహాలు ప్రభుత్వమే నిర్మించి ఇల్లు కట్టిస్తుందని ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాలను అధికారం చేపట్టిన తర్వాత సీఎం జగన్ పూర్తిగా విస్మరించారన్నారు. ఏడుకొండలు, జంపని గోవిందరాజులు, మీలిగల సత్యనా రాయణ, పి.సిద్దు, బి.సుబ్బారావు, కె.సీతారామయ్య, సంతోషరావు, రత్నబాబు, కళ్యాణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వమే గృహాలు నిర్మించాలి

విశాలాంధ్ర-భట్టిప్రోలు : జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు రూ.ఐదు లక్షలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పేదలందరికీ మొదటి విడత 15 లక్షలు, రెండవ విడత 15 లక్షల గృహాలు ప్రభుత్వమే కట్టిస్తుందని ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను జగన్ పూర్తిగా విస్మరించారన్నారు. లబ్ధిదారుల కురూ.1.80 లక్షలు మాత్రమే ఇచ్చి మీరే గృహాలను వెంటనే నిర్మించుకోవాలని అధికారులచే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ, కలెక్టరేట్ల వద్ద ధర్నాలు, ఫిబ్రవరి 22న నిర్వహించతలపెట్టిన ఛలో విజయవాడ విజయవంతం చేయాలని కోరారు. వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఓబులశెట్టి రమేష్, టీ. రాఘురాంప్రసాద్, గౌస్, బాజ్జి, నాగరాజు, వి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఇక్కట్లు గుర్తించండి

విశాలాంధ్ర-తాడికొండ : జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు కోరారు. తాడికొండ అడ్డరోడ్డు సమీపంలో ఉన్న జగనన్న కాలనీ నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణ సామాగ్రి పెరిగిన నేపథ్యంలో లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోలేక ఇక్కట్లకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80 లక్షలు ఏ మేరకు సరిపోతాయని ప్రశ్నించారు. లబ్ధిదారుల ఇక్కట్లను గుర్తించాలన్నారు.